


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు Cell: 8019014080 rambabumediahouse@gmail.com మంగళవారం 26- మార్చి- 2024








RAMBABU MEDIA HOUSE

Complete Cinema Package

WITH BEST PRICE



- POSTER DESIGNINGS
- POSTERS PRINTING
- PHOTO CARDS PRINTING
- HOARDING (AP)
- BUS ADDS
- BUS SHELTERS
- AUTO ADS
- THEATER STANDEE
- LOLLI POPS
- FLEX PRINTING
- METRO PILLER PUBLICITY
- BIG SCREENS
- DIGITAL PROMOTION
- PRINT MEDIA PROMOTION
- MOVIE ( PRO )
- FILM DISTRIBUTION
- OTT & ATT BUSINESS
- OVERSEAS BUSINESS
- OTHER LANGUAGE BUSINESS
  TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

- CG - VFX
- MOTION TEASER
- DI - COLOUR GREDING
- MATT PAINTINGS
- 2D - 3D WORKS
- WIRE REMOVAL
- GREEN MATT STUDIO
- EDITING
- LYRICAL SONGS
- SHORT FILMS
- PHOTO SHOOT
- TRAILERS
- TITLES & BANNER ANIMATION
- DUBBING
  TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
- SOUND EFFECTS
- 5.1 MIXING
- BACKGROUND MUSIC
- SONGS
- MOVIE SUBTITLES
  TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM

rambabumediahouse@gmail.com

Ph: 8019014080

Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73

amazon prime video hungama.com MXPLAYER airtel xstream VI

DIGITAL SCREENING ASSISTANCE

SANDHYA MOTION PICTURES URVASI

సేవా భారత్

www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper

seva bharat

ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | మంగళవారం 26- మార్చి- 2024


## మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ అత్యంత భారీ చిత్రం RC17



బంధాలను అమితంగా ప్రేమించే సామాన్యుడి భావోద్వే గాలే ప్రధాన ఇతివృత్తంగా సుకుమార్ తెరెక్కించిన 'రంగస్థలం' సినిమా దర్శకుడిగా సుకుమార్ లోని కొత్తకోణాన్ని ఆవిష్కరించింది. నటుడిగా రామ్‌చరణ్‌ని మరోస్థాయిలో నిలబెట్టింది. మళ్లీ ఈ కాంబినేషన్ కోసం మెగా అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. వారి ఆశల్ని నిజం చేస్తూ మళ్లీ కలిసి పనిచేయడానికి రామ్‌చరణ్, సుకుమార్ సిద్ధమయ్యారు. మైత్రీమూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై ఈ ప్రతిష్టాత్మక చిత్రం రూపొందనుంది.రామ్‌చరణ్ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమాగా సుకుమార్ స్క్రిప్ట్ సిద్ధం చేశారని నిర్మాతలు చెబుతున్నారు. 'ఆర్ఆర్ఆర్'తో గ్లోబల్‌స్టార్‌గా ఎదిగారు రామ్‌చరణ్. 'పుష్ప' తో పాన్‌ఇండియా డైరెక్టర్‌గా నిలిచారు సుకుమార్. మారిన వీరి ఇమేజ్‌కి తగ్గట్టుగా కథ, కథనం, బడ్జెట్ ఉంటాయని నిర్మాతలు తెలిపారు. ఈ ఏడాదిలో షూటింగ్ మొదలు పెట్టి 2025 చివరిలో సినిమాను విడుదల చేస్తామని వారు చెప్పారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలందించనున్న ఈ పాన్ ఇండియా సినిమాకు నిర్మాతలు: నవీన్ యర్నేని, యలమంచిలి రవిశంకర్.

## "మధురము కదా" లిరికల్ సాంగ్ లాంచ్ చేసిన ఫ్యామిలీ స్టార్ టీం



'కుటుంబాన్ని గొప్ప స్థాయిలో నిలబెట్టేందుకు కష్టపడే ప్రతి ఒక్కరూ ఫ్యామిలీ స్టారే. ఈ కథ విని పదిహేను నిమిషాల్లో ఓకే చెప్పాను. ఇది మధ్యతరగతి కుటుంబాల కథ. మిడిల్‌క్లాస్ భావోద్వేగాలన్నీ విజయ్ పాత్రలో ఉంటాయి. ప్రతి మధ్యతరగతి వ్యక్తీ తనకుతాను ఐడెంటిఫై చేసుకునేలా ఇందులో విజయ్ పాత్ర ఉంటుంది. ఏప్రిల్ 5న వస్తున్నాం. తప్పకుండా మీ అందర్నీ మెప్పిస్తాం' అన్నారు దిల్‌రాజు. మధ్యతరగతి భావోద్వేగాలకు వినోదాన్ని మేళవిస్తూ దిల్‌రాజు, శిరీష్‌ల నిర్మాణంలో పరశురామ్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఫ్యామిలీ స్టార్'.బ్లాక్‌బాస్టర్ 'గీతగోవిందం' తర్వాత పరశురామ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 5న విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాలోని 'మధురము కదా..' అంటూ సాగే గీతాన్ని హైదరాబాద్ పై హోమ్ జెవెల్ గేటెడ్ కమ్యూనిటీలో పలు కుటుంబాల సమక్షంలో ఓ వేడుకగా విడుదల చేశారు. శ్రీమణి రాసిన ఈ గీతాన్ని గోపీసుందర్ స్వరపరచగా, శ్రేయాఘోషల్ ఆలపించారు. ఇది కుటుంబం గురించి ఆలోచించే కుర్రాడి కథ అనీ, థియేటర్‌కి వచ్చి ఎంజాయ్ చేయండని దేవరకొండ విజయ్ చెప్పారు. మృణాల్‌ఠాకూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కేయూ మోహనన్.

## 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' నుండి మాస్ గీతం 'మోత' విడుదల



విభిన్నమైన కథలను ఎంచుకుంటూ దూసుకు పోతున్న నటుడు విశ్వక్‌సేన్. ఆయన కథానాయకుడిగా రూపొందు తోన్న చిత్రం 'గ్యాంగ్ ఆఫ్ గోదావరి'. ఇందులో విశ్వక్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. కృష్ణచైతన్య రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. మే 17న సినిమా విడుదల కానుంది.ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమాలోని 'మోత..' అంటూ సాగే గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు. చంద్రబోస్ రాసిన ఈ గీతాన్ని యువన్‌శంకర్‌రాజా స్వరపరచగా, ఎం.ఎం. మానసి ఆలపించారు. హెూలీ పర్వదినాన ఈ పాటను విడుదల చేస్తుండటం పట్ల చిత్ర యూనిట్ ఆనందం వెలిబుచ్చింది. అందాల తార అయేషాఖాన్, విశ్వక్‌సేన్ తెరను పంచుకున్న ఈ పాట సినిమాకు ప్రధాన ఆకర్షణ అని మేకర్స్ చెబుతున్నారు.

## "అను శ్రీరెడ్డి" ని సత్కరించిన తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్



మిస్ గ్లోబల్ ఇండియా విన్నర్ అను శ్రీ రెడ్డి బీకాం చదువుతూ తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో ఆర్టిస్ట్ గా మెంబర్‌గా ఉండి మోడలింగ్ వైపు వెళ్లి దాంట్లో రాణించి మొన్ననే ఢిల్లీలో మిస్ గ్లోబల్ ఇండియాలో టైటిల్ విన్నర్ గా గెలిచింది దాదాపు 165 మంది అమ్మాయిలు పాల్గొనగా అందులో అనుశ్రీ రెడ్డి ఫస్ట్ విన్నర్ గా టైటిల్ గెల్చుకొని కిరీటాన్ని దక్కించుకుంది దీనికి జడ్జిలుగా శిల్పాశెట్టి, బాబా సెహగల్ వ్యవహరించారు హైదరా బాదులో పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే చదువుతున్న అనుశ్రీ రెడ్డి గ్లోబల్ మిస్ ఇండియా కావడం చాలా సంతోషం తెలంగాణ ఫిలిం ఛాంబర్ ద్వారా వారిని కంగ్రాజులేషన్ చెప్పి సన్మానించి మెమొంటో ఇవ్వడం జరిగింది.

## 'కలియుగం పట్టణంలో' థియేటర్స్ లో చూడాల్సిన థ్రిల్లర్ సినిమా - నటుడు నరేన్ రామ



తమిళంలో మూడు చిత్రాల్లో హీరోగా నటించిన నరేన్ రామా 'కలియుగం పట్టణంలో' చిత్రం ద్వారా తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నాడు. విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్ జంటగా నటించిన ఈ చిత్రానికి రమాకాంత్ రెడ్డి దర్శకత్వం వహించారు. ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా చిత్రంలో కీలక పాత్రలో నటించిన నరేన్ రామా మాట్లాడుతూ 'గుమ్మడిగారు నాకు తాతయ్య వరుస అవుతారు. తెలుగు వాళ్లమే అయినా చెన్నైలో స్థిరపడ్డాం.ఈ సినిమాలో నా పాత్ర కథాగమనంలో చాలా కీలకంగా ఉంటుంది. ఇదొక థ్రిల్లర్ మూవీ. యాక్షన్, సెంటిమెంట్ అంశాలతో ఆకట్టు కుంటుంది. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని పట్టణాల్లో కాలేజీ టూర్స్‌కు వెళ్లాం. అంతటా అద్భుతమైన స్పందన లభించింది. తెలుగులో ఈ సినిమా నాకు శుభారంభాన్నిస్తుందనే నమ్మకం ఉంది. ప్రస్తుతం తెలుగులో 'డబ్ల్యూహెచ్‌ఓ' అనే చిత్రంలో నటిస్తున్నా. మరికొన్ని చిత్రాలు చర్చల దశలో ఉన్నాయి' అన్నారు.









www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper



ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | మంగళవారం 26- మార్చి- 2024


